
ఆ సాయంత్రం నేను కాలేజి నుంచి రాగానే ఇంటి వాతావరణం అంతా వింతగా అనిపించింది. ఇంట్లో అందరూ పనసచెట్టును గురించే మాట్లాడుకుంటున్నారు. అప్పటికే పదిహేను ఏళ్ళుగా ఇంటి పెరట్లో ఏపుగా పెరుగుతున్న పనసచెట్టును గురించి ఆ రోజు కొత్తగా అందరూ మాట్లాడుకోవడం ఏమిటో నాకు అర్థం కాలేదు. అందుకే చెల్లాయిని పిలిచి అడిగాను సంగతి కనుక్కుందామని. అది బయట పెట్టిందసలు విషయం.

# పనస చెట్టు



మేం ఈ ఊరొచ్చిన కొత్తలో ఎక్కడా మచ్చుకు కూడా వననకాయ కాని, వండు కాని కన్పించేది కాదు. వనన కాయన్నా వండన్నా మా ఇంట్లో అందరికీ తగని ఇష్టం. నా చిన్నప్పుడు వననకాయ ఇంటి కొస్తే చాలు మా అన్నయ్యలందరూ ఒవాళ్ల మీద ఒవాళ్లు పోటీలు వడేవారు. వనన పొట్టు కొట్టడానికి. ఆ పొట్టు కొట్టేటప్పుడు చేతులకు రానుకున్న నూనె, వనువు అప్పుడప్పుడు నా మొహాన్ని కంటించి ఏడిపిస్తే ఉడుక్కుని గంటల తరబడి ఏడ్చేవాణ్ణి. ఇహ అమ్మ నంగతి నరే నరి. ఆ వనన పొట్టును బంగారంగా చూనుకొని పాకశాస్త్రంలో తనకున్న ప్రావీణ్యాన్నంతా ఉవయోగించి ఆవపెట్టి మరీ చేసేది కూర. అందరం పోటీలు వడుతూ ఆ కూర మారు వడ్డించుకుని తిన్న తర్వాత ముక్కు మొహాల్లోంచి ఆవిర్లు రావడం బాగా జ్ఞావకం. ఇక ఇంటికి వండెప్పుడైనా వస్తే, ఆ వనన వండును మా నాన్నగారు ఎవర్నీ ముట్టుకోనిచ్చే వారు కూడా కాదు. తనే తీరిగ్గా కూర్చొని ఆ వండుని నాల్గు ముక్కలుగా నిలువునా కోసి ఆ తొనలు ఒవాటొవాటే మధ్య మధ్య ఒకటీ అరా నోట్లో వేనుకుంటీ లేన్తూంటే ఏదో నముద్రవు అట్టడుగు నుంచి ముత్యాలు తీసినట్టే ఉండేది ఆయన నంబరం!

ఈ వూరొచ్చిన కొత్తలో వనన కాయ దొరకని ఊరు కూడా ఒక ఊరేనా అని మా అమ్మ అనుకోడంతో, నాన్నగారు కడియం నుంచి మేలు జాతి వనన మొక్కని తెప్పించి ఇంటికున్న జానెడు పెరట్లోనే నాటడం జరిగింది. ఆ మొక్కని ప్రాణప్రదంగా చూనుకుంటూ పెంచేటప్పటికి 'ఇంతై, ఇంతింతై, వటుడింతై'' అన్నట్లు గత వదిహేను నంవత్సరాలుగా పెరుగుతూ ఈనాడు ఆకాశాన్నే అంటేటట్లుంది. పెరట్లోనే చెట్టుండడం మూలంగా కాయలకీ, వళ్లకీ ఏనాడూ కొరత లేకపోయింది. చెట్టు ఎదగడం మొదలు పెట్టినప్పట్నుంచి ఆ వనన ఆకులు రోజూ కోయించుకుని, వాటితో అమ్మ కుట్టిన విస్తర్లో వేడి వేడి అన్నంలో ఆవకాయ కలువుకుని తింటుంటే స్వర్గానికి జానెడు దూరంలోనే ఉన్నాననే అనిపిస్తుంది. ఇహ ఆ వనన చెట్టు నీడలో కూర్చుని స్నేహితులతో కలిసి కన్నకలలెన్నో మరి! అలా ఆ వనన చెట్టు నా జీవితంలో ఓ ముఖ్య భాగమయిపోయింది. అందుకే చెల్లాయి చెప్పింది విన్న తర్వాత ఎక్కడాలేనంత కోపం వచ్చి తిన్నగా అమ్మ దగ్గరికెళ్లాను.

''అమ్మా! వనన చెట్టు గురించి చెల్లాయి చెప్పింది నిజమేనా?'' అనడిగాను.

''ఇంటికొచ్చావో లేదో! అప్పుడే నీ చెవిలో ఊదిందదీ! నీతో చెప్పే వరకూ కడుపుబ్బిపోయిందనుకుంటా దానికి'' అందమ్మ!

''వనన చెట్టును కొట్టించేస్తున్నారుట నిజమేనా?'' అని రెట్టించి అడిగాను.

''నిజమే! తప్పదంటున్నారు'' అందమ్మ.

''ఏం? ఎందుకు తప్పదు? అదేం మిమ్మల్ని మేతడుగుతోందా? నీళ్లడుగుతోందా? దాని మానాన్ని అది పెరుగుతూ, పెరగడమే కాకుండా మనకందరికీ కాయలూ, వళ్లూ అందిస్తూంటే, ఇదా మీరు చేసే ఘనకార్యం'' అని కోవంగా అన్నాను అమ్మతో.

కాని అమ్మ మట్టుకు మెల్లిగా

''అవన్నీ నాకు తెలియవు తల్లీ! మీ నాన్నగారూ, అన్నయ్యా చూనుకుంటున్నారు'' అని ఆగి తనే మళ్లీ మొదలెట్టింది.



'అంత రాత్రివూట గూండాలవీధి నుండి వస్తుంటే భయం వెయ్యలేదటోయ్'' ''నాకెందుకండీ భయం, ప్రక్కన మా ఆవిడ ఉండగా''

-బొమ్మెన శ్రీనివానరావు
హైదరాబాద్-14

''దాని వేళ్లు మన ఇంటి వునాదుల్లోకి ప్రాకి గోడలు కూడా బీట వారుతున్నాయట! వక్కింటి వునాదుల్లోక్కూడా ఈ వేళ్లు ప్రాకుతున్నట్లు ప్రక్కింటి వాళ్లు గొడవ పెట్టున్నారు. అందుకే కాబోలు ఆ చెట్టును కొట్టించడం'' అంది అమ్మ!

నాకు ఏడుపు ఆగలేదు. ఏడుస్తూనే ''అయితే ఏమయిందమ్మా! మహా అయితే గోడల్ని రిపేరు చేయించుకుంటాం! లేకపోతే మళ్లీ కట్టించుకుంటాం. అంతేగాని వచ్చుటి చెట్టును నరికి వేస్తారా ఎవరన్నా? నేను మట్టుకు ఒప్పుకోను'' అన్నాను.

ఇంతలో నాన్నగారు వచ్చారక్కడికి. మా నంభాషణ విన్నట్లుంది.

''పోనీలే! కొన్నాళ్లు ఆగుదాం. దానికి ఆ చెట్టంటే ప్రాణం'' అని అన్నారు.

ఈ న'దడి విని అన్నయ్య కూడా ప్రత్యక్షమయి రంగంలోకి దిగాడు. వస్తూనే

''దానికేమిటి! ఆ చెట్టంటే అందరికీ ప్రాణమే! ఇప్పటికే ఆలశ్యమయింది. ఇంకా ఆలశ్యం చేస్తే ఈ ఇల్లు కుప్పగా కూలిపోతుంది. ఆ వేళ్ల ధాటికి తట్టుకోలేక. ఇప్పటికైనా అర్థమయిందా నీ బుర్రకి'' అంటూ నావైపు చూశాడు.

ఆ మాటకు నాకుక్రోషం వచ్చి

''నీ బుర్రలాగా డొల్లకాదు నాది అర్థం కాకపోవడానికి'' అని అన్నయ్య వైపు చూసి అని

''నాన్నగారూ! మీరైనా చెప్పండి! ఆ చెట్టును నరికివేయవద్దని. ప్లీజ్!'' అని నాన్నగారిని బ్రతిమాలాను.



*60* మంది మొనపోయిన నంఘటన, వెంటనే పేవరుకొని చదవండి బస్టాండ్‌లో అరుచుకుంటూ పోతున్నాడు పేపర్‌బాయ్. అది విని ఒక వ్యక్తి రూపాయి ఇచ్చి పేవరు కొనుక్కున్నాడు. వెంటనే అతను *61* మంది మోనపోయిన ఘోర నంఘటన అనుకుంటూ పోయాడు.

సి.హెచ్. సాహెబ్ బీబీ
ఖాన్

నాన్నగారి దగ్గర నాకు బాగా చనువు. నాన్న గారికి కూడా నేనంటే చాలా ఇష్టం. అందుకనే అమ్మ ఎప్పుడూ ''అది మీ నెత్తి మీది దేవత'' అంటూంటుంది. అందుకనే అనుకుంటా నా మాట వింటూంటేనే నాన్నగారు.

''ఆ నంగతి రేవు ఆలోచిద్దాంలే'' అని అన్నారు. ఆ అదను చూనుకుని అమ్మ.

''ఇవ్వాల్టికి చాలు వనన చెట్టు గొడవ. భోజనాలికి లేవండి'' అంటూ ఆర్డరు జారీ చేసింది.

ఆ రాత్రంతా ఏమిటో ఆలోచనలు. ఎప్పుడెప్పుడు తెల్లవారు తుందా అని ఎదురు చూడటంతోటే గడిచిపోయింది. తెల్లవారగానే పెరట్లోకెళ్లి చూనుకున్నా. వనన చెట్టు ఇంకా అక్కడే ఉంది. 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకుని ఆ చెట్టును చూనుకుంటూ అక్కడే నిలబడిపోయాను. ఇంతలో నాన్నగారు కూడా పెరట్లోకి వచ్చారు.

''ఛ! ఛ! నువ్విలా ఏడవకూడదు. ఏమయిందని ఇప్పుడు'' అన్నారు.

ఆ మాటతో నాకు దుఃఖం పెల్లుబికి

''ఏమయిందేమిటి నాన్నగారు. ఇన్నాళ్లు మనకెంతో ఉవయోగవడిన చెట్టును మీరంతా కలిపి కొట్టించేస్తున్నారు. వేళ్లేవో వునాదుల్లోకి ప్రాకుతున్నాయంట'' అని మట్టుకు అనగలిగాను.

''ఒకరనడం ఏమిటమ్మా! చూడు నువ్వే! ఆ గోడ ఎలా బీట వారిందో! ప్రక్కింటి గోడలు కూడా అలాగే ఉన్నాయి. అందుకని కాని, లేకపోతే మన చెట్టును మన చేతులతోటే నరుక్కుంటామా చెప్పు''

అప్పటికి నా ఏడుపు కాస్త తగ్గి

''అలా అయితే మనుష్యుల్ని కూడా ఇలాగే చేస్తే నరి'' అని కాస్త ఆగి ధైర్యం తెచ్చుకొని. నాన్నగారూ! కనీనం ఈ చెట్టు మన కోనం నిజంగానే బ్రతికింది. అలా కాకుండా నంఘంలో నలుగురికీ ఎంతో సేవ చేస్తున్నట్టు నటిస్తూ అందర్నీ నమ్మించి తెరవెనుక నుంచి అట్టడుగు నుంచి వ్యక్తులకే కాదు, ఈ నమాజానికే బీటలు తెస్తున్న పెద్ద మనుష్యుల నంగతేమిటో నాన్నగారు'' అని కాస్త ఉద్రేకంగానే అడిగాను.

నాన్నగారు నా వైపు ఆశ్చర్యంగా చూశారు. కాని ఏమీ మాట్లాడలేదు. అందుకని మళ్లీ నేనే అందుకుని

''అటువంటి మనుష్యుల్ని కూడా ఇలాగే నమూలంగా నరికి వేయవచ్చా చెప్పండి'' అనడిగాను.

నాన్నగారు కాస్సేపాలోచించి.

''లేదమ్మా! వీలు లేదు'' అని మట్టుకన్నారు.

''అంటే నాన్నగారూ! మాట్లాడలేని, పోట్లాడలేని చెట్టుకో న్యాయం. మన స్వజాతికి నంబంధించిన కారణంగా మాట్లాడకుండానే పోట్లాడే మమష్యులకింకో న్యాయం అన్న మాట......'' అని నేనింకా అనబోతూ ఉంటే అంతవరకూ ఎక్కణ్ణించి వింటున్నాడో నా మాటలు, అన్నయ్య ప్రత్యక్షమయి

''ఓహెూహెూ! అమ్మగారి ఆలోచనలు వెర్రితలలు వేస్తున్నట్లున్నాయి. మనుష్యుల్ని నరికి వేయడానికి బయల్దేరింది.'' అన్నాడు వెటకారంగా.

ఆ మాటకు నేను జవాబు చెప్పే లోపలే నాన్నగారు కలుగచేనుకుని

''ఒరేయి! లోపలికెళ్లి నీ వని నువ్వు చూనుకో'' అని అన్నయ్యను వంపించేసి, నా వైపు తిరిగి

''నువ్వు చెప్పింది బాగానే ఉంది. కాని జీవికి జీవికి

భేదం ఉన్నట్లే చెట్టుకీ మనుమ్యలకీ భేదం ఉంది. చేసిన తప్పును సరిదిద్దుకుని మంచిగా బ్రతకగల బుద్ధి మనిషికి మట్టుకే ఉంది'' అని ఇంకా అనబోతూ ఉంటే నేను కలుగచేసుకుని

''ఎందుకు వచ్చిన బుద్ధండీ నాన్నగారు. జరవవలసిన అత్యాచారాలన్నీ జరిపేసి లెంపలేసుకుని నాకు బుద్ధి వచ్చింది'' అంటే వదిలేస్తారా? చెట్ల వేళ్లవల్ల బీటలు వారిన గోడల్ని మళ్లీ కట్టించవచ్చును. కాని మనుమ్యలు చేసిన అమానుషకృత్యాల మూలంగా నాశనమయిన జీవితాల గతేమిటి నాన్నగారూ'' అనడిగాను.

నాన్నగారు మాట్లాడలేదు.

మా సంభాషణంతా లోపల్నుంచి అమ్మ వింటున్నట్లే ఉంది. పెరట్లోకి వచ్చి

''ప్రొద్దున్నే ముద్దుల కూతురుతో మంతనాలు సాగిస్తున్నట్లున్నారు. ఇవాల్టికి చాలు. లోపలికి వచ్చి కాఫీ తీసుకోండి'' అని అనడంతో మా సంభాషణ అప్పటికి ఆగిపోయింది.

ఇంతలో అన్నయ్య ప్రత్యక్షమయి

''నాన్న గారూ! ఆ చెట్టు కొట్టేవాళ్లను ఎన్ని గంటలకు రమ్మని చెప్పమంటారు'' అనడిగాడు.

ఆ ప్రశ్నకు నాకు వళ్లు మండిపోయింది. నాన్నగారు మట్టుకు చిరునవ్వు నవ్వి నావైపు చూపిస్తూ

''అదుగో దాన్నడుగు ఏమంటుందో'' అన్నారు. ఆ మాటకు అన్నయ్య కాస్త ఖంగు తిన్నట్లనిపించి చెల్లాయిని సలహా అడగడం నేరం అనుకున్నాడేమో మరి

''దాన్ని నేను ఛస్తే అడగను'' అంటూ విసురుగా వెళ్లిపోయాడు. వాడి విసురు చూస్తే నా మీద పంతానికైనా ఆ పనస చెట్టును సమూలంగా ఆ రోజే నరికించేస్తాడేమోనని భయం మట్టుకు వేసింది.

కాని ఆ రోజు సాయంత్రం వరకు అటువంటిదేమీ జరగలేదు.

''ఇంటిల్లిపాదికి ఎందుకో ఆ చెట్టంటే అంత కక్ష్య!

''అసలే జానెడు బెత్తం ఉన్న పెరట్లో తనని పెంచి పెద్ద చేయమని ఆ చెట్టు ఎప్పుడైనా మొరపెట్టుకుందా?

''ఎక్కడో పుట్టిన ఆ మొక్కను మన లాభం కోసం, మన ఆనందం కోసం ఈ ఇరుకు పెరట్లోనే పడేసి ఆ చెట్టు తను బ్రతకడం కోసం వేళ్లు అన్ని వైపులకూ ప్రాకిస్తుంటే అది చేసిన నేరమేమిటి''

ఇలా ఆలోచనలతో రాత్రంతా గడిచిపోయింది.

ప్రొద్దున్నే లేచి పెరట్లోకెళ్లి చూసుకున్నా పనస చెట్టు అలాగే ఉంది.

ఆనందంతో కళ్లు చెమ్మగిల్లాయి.

కాని నా ఆనందం ఎన్నాళ్లుంటుందో మరి!

ఎప్పుడో అప్పుడు ఈ రాక్షసులు పనస చెట్టును నరికివేస్తారు.

ఇంత మంది కలిసి కంకణం కట్టుకున్నపుడు నేనేం చేయగలను!

ఆ ఆలోచనలతోటే కాలేజికెళ్లాను.

అక్కడా నా కదే ధ్యాస!

చెట్టు వేళ్లు పునాదుల్లోకి పాకి గోడలు బీటలు తీస్తున్న మాట నిజమే. మరి ఈ వ్రేళ్లు ఇంటి పునాదుల్లోకి కూడా ఇలాగే ప్రాకి ఉండవచ్చు కదా!

అందుకే ఈ గోడలు, ఇళ్లూ నిలబడాలంటే నాన్నగారు చెప్పినట్లు పనస చెట్టును కొట్టేయడం తప్పదా? మరి తప్పదేమో!

ఏమిటీన్యాయం! అడవుల్లోనో, తోటల్లోనో స్వేచ్ఛగా ఏపుగా పెరుగుతూ బ్రతకవలసిన చెట్లను మన పెరటి బందిఖానాలో బందిస్తే ఆ చెట్టు బ్రతుకు తెరువు కోసం వ్రేళ్లను చుట్టు పక్కలకి ప్రాకిస్తే తప్పెవరిది?

తప్పు చేసింది మనం! పైగా మనకి చేయగల్గినంత సేవ చేసి శిక్ష అనుభవించవలసింది చెట్టన్నమాట!

దేవుడా! ఇదెక్కడి న్యాయం?

ఆ చెట్టుకు కనీసం బ్రతకడానికైనా స్వతంత్రం లేదా?

తనకి బలం ఉంది కదా అని ప్రకృతిలో ఉన్న మిగతా జీవుల స్వతంత్ర్యాన్ని అరికట్టే హక్కు మానవుడికెవరిచ్చారు?

ఇదే దురహంకారంతో మానవుడు మనుగడ సాగించాలనుకుంటే ప్రకృతే ఎప్పుడో అప్పుడు బుద్ధి చెప్తుంది మానవుడికి. కాని ఆనాడు బుద్ధి తెచ్చుకుని మెలగడానికి అప్పటికే ఆలశ్యమయిపోతుంది.

మానవుడు ఎన్నడూ కనీవినీ ఎరుగని ఏ మహమ్మారి విషక్రిములనో మానవుడి మీదికి వదిలి, ఎవ్వరూ, ఎటువంటి విజ్ఞానమూ ఆపలేనంత బీభత్సం సృష్టించి మానవుడి దురహంకారాన్నే కాదు, మానవుణ్ణే నాశనం చేసి తీరుతుంది ప్రకృతి. ప్రకృతిని తన అదుపాజ్ఞలలో పెట్టాలనుకుంటున్న మానవుడి మీద ప్రకృతే కత్తిగట్టితే ప్రళయం తప్పదు కదా!

ఇలా ఏవో ఆలోచనలతోటే ఆ రోజు కాలేజీలో ఒక్క పాఠం కూడా బుర్రకెక్కలేదు.

తల నెప్పితో ఇంటికొచ్చి పెరట్లో కెళ్లి చూశాను.

పనస చెట్టు లేదు.

సమూలంగా దాన్ని నరికివేశారు.

అనుకున్నంతా అయిపోయింది.

నాకు ఏడుపు ఆగలేదు. అలాగే వెళ్లి గదిలో పడుకున్నా. ఆ రాత్రి మంచినీళ్లు కూడా ముట్టుకోలేదు.

మరునటి రోజు పొద్దున్నే నాన్న గారు వచ్చి లేపే వరకూ అలాగే పడుకున్నా.

నాన్నగారు లేపి

''పిచ్చి పిల్లా! తప్పు! లేచి మొహం కడుక్కుని కాఫీ త్రాగు. మరి అలాగ చెయ్యక తప్పలేదు'' అన్నారు.

ఆ మాటకు నాకు దుఃఖం వచ్చి

''అది కాదండి నాన్నగారూ. చెట్టు కూడా మనలాగే ఈ సృష్టిలో ఒక జీవే కదా! మనం స్వేచ్ఛగా ఎలాగా ఎదగాలనుకుంటున్నామో, మనం బ్రతకడానికి ఎలా తాపత్రయపడుతున్నామో మరి ఆ మాదిరిగా బ్రతకడానికి ఆ చెట్టుకు స్వతంత్రం లేదా అని నా బాధ నాన్నగారు. ఆ స్వాతంత్ర్యాన్ని మనం అరికట్టడమే కాకుండా, పచ్చగా జీవిస్తున్న ఓ జీవి ప్రాణం తీయడం నేరం కాదా నాన్నగారు. ఏమిటీ న్యాయం చెప్పండి?'' అన్నాను.

''సరే! ఏదో అయిపోయింది. ఇహ మన ఇంట్లో ఇటువంటి నేరాలు జరగవని, మనకున్న జానెడు పెరట్లో చెట్లను పెంచి బంధించమని నీకు మాట ఇస్తున్నా! లే తల్లీ!'' అని నాన్నగారు అంటూంటే కళ్లు తుడుచుకుని లేచాను.

మా ఇంట్లో ఇటువంటి నేరం జరగదన్నమాట! ఎంత సంతోషం! నిజమే/ అప్పటికీ ఇప్పటికీ మా జానెడు పెరట్లో మళ్లీ ఏ చెట్టునూ పెంచలేదు. ఆ పనస చెట్టు జ్ఞాపకాలు అందుకే నాలో ఎపుడూ మెదులుతూనే ఉంటాయి.

●

## నగరమే ఓ మ్యూజియం

అమెరికాలోని వాషింగ్టన్ నగరాన్ని మ్యూజియంలా అమర్చి చూపరులకు ఎంతో ఆహ్లాదాన్ని కల్గిస్తున్నారు ఆ నగర పాలక అధికారులు. చలువ రాళ్ళు, నల్లరాతి శిల్పాలు, కంచు పూత పూయబడిన యుద్ధవీరుల ప్రముఖుల పురాతన శిల్పాలు, వాషింగ్టన్‌లో ఎక్కడ పడితే అక్కడ మనకు దర్శనమిస్తాయి. అధునాతన శిల్పాలు కూడా నగరం నిండా కనిపిస్తుంటాయి. సాయంత్రం వేళ చూస్తే ఆ భవనం ముందు ఏమీ ఉండదు. తెల్లారి లేచి చూసే సరికి భూమిని బ్రద్దలు చేసుకుని పైకి వచ్చిందా! అని అనిపించేలా ఓ ప్రముఖుని విగ్రహం కనిపిస్తుంది. గడ్డితో నిండివున్న మైదానంలో అక్కడక్కడా అల్యూమినియం స్టీలు మొలకలు చిత్రంగా మెరుస్తూ కనిపిస్తాయి. కొన్ని ప్రదేశాల్లో వివిధ కోణాల్లో ఆకాశాన్ని అలుముకొన్న చీకటిని చీల్చుకుంటూ ఒక్కో ఇంటి మీద నుంచి సన్నని కాంతి పుంజాలు పోతుంటాయి. తవ్వకాల్లో దొరకిన శిలలు, శిల్పాలు ఇతర వస్తువులను నాలుగు రోడ్ల కూడలిలో అందంగా అమరుస్తారు.

*1983* నుంచి శాన్‌ఫ్రానిస్కోను కూడా అలా అందంగా తయారుచేయనారంభించారు. వాషింగ్టన్, శాన్‌ఫ్రాన్సిస్కో నగరాలను పురాతన శిల్ప, వస్తు ప్రదర్శనశాలలుగా మార్చిన ఘనత ''ది ఇంటర్నేషనల్ స్కల్ప్చర్ సెంటర్''కూ, మరో ప్రైవేట్ సంస్థకు దక్కుతాయి. వీరు మ్యూజియాలలోను, ఆర్ట్ గ్యాలరీల్లోనూ వుండే వస్తువులను, కళా ఖండాలను రోడ్లపైకి తెచ్చి అందంగా అమర్చి ఎవరూ ప్రత్యేకించి పనికట్టుకొని మ్యూజియాలకు వెళ్ళే అవసరం లేకుండా చేస్తున్నారు. ఒక్క వాషింగ్టన్ లోనే *88* శిలలు, శిల్పాలు మొదలైన కళాఖండాలు రోడ్ల మీద దర్శన మిస్తున్నాయి. ఆయా కళా ఖండాల్ని ఎక్కడెక్కడ ఏ ఏ కోణాల్లో అమరుస్తే బావుంటుందో చర్చించి, నిర్ణయించటానికి స్థానిక టెక్నీషియన్లు, ఇంజనీర్‌లు, కార్మికులు సహాయ పడుతుంటారు.

''రవీంద్ర''